నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023 | SIDDIPET

# గజ్వేల్‌ను మరింత అభివృద్ధి చేసుకుందాం

## నెలలో ఒకరోజు మీతోనే ఉంటా..

కరోనాతో కలువలేకపోయా..

- కరెంట్ కోసం ఎంతో తిప్పలు పడ్డం
- ముంపు గ్రామాల త్యాగం మరువలేనిది
- నేనూ రైతునే.. 27 బోర్లు వేస్తే మూడింట్లోనే నీళ్లు వచ్చాయి..
- ప్రతి గ్రామానికి సాగునీళ్లు తెచ్చే బాధ్యత నాదే
- ప్రతి ఒక్కరికీ ఇల్లు రావాలి..
- అభివృద్ధి జరగాలి...బీఆర్ఎస్ గెలవాలి
- కరోనా, నోట్ల రద్దుతో చాలా దెబ్బ తిన్నాం..
- అప్పటి రైతుల బాధలు వింటే దుఃఖం వస్తది
- హామీలన్నీ నెరవేరుస్తా.. సమస్యలన్నీ పరిష్కరిస్తా
- గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో సీఎం కేసీఆర్

నిపుణ III



మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్

### క్యాడర్‌లో జోష్

- ఆత్మవిశ్వాసాన్ని నింపిన సీఎం కేసీఆర్ ప్రసంగం
- బూత్‌స్థాయి సమావేశంతో బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం
- కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన సీఎం కేసీఆర్
- జై కేసీఆర్ అంటూ మార్మోగిన నినాదాలు
- గజ్వేల్‌తో పాటు నర్సాపూర్, మెదక్‌లోనూ గజ్వేల్ నాయకులే గెలిపించాలని దిశానిర్దేశం
- గజ్వేల్‌కు మంచి భవిష్యత్ ఉంది, మరింత అభివృద్ధి చేసుకుందామని భరోసా

నిపుణ IV

'కరోనా కారణంగా ప్రజలను కలవలేకపోయా. ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు కాగానే నెలలో ఒకరోజు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలతోనే ఉంటా. గజ్వేల్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం'.. అని సీఎం కేసీఆర్ అన్నారు. గజ్వేల్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అంతాయిపల్లి ఎస్ఎన్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎం కేసీఆర్ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. గజ్వేల్‌లో ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీళ్లు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రానికి తలమానికంగా గజ్వేల్ అభివృద్ధి జరుగుతున్నదని, నాయకులు సూచించిన పనులు తప్పకుండా పూర్తిచేసే బాధ్యత తనదే అని సీఎం కేసీఆర్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. 25 ఏండ్ల క్రితం ప్రజల కష్టాలను చూసి గడిచిన రోజులు గుర్తుకొస్తే చాలా బాధ అనిపించినా,అప్పట్లో ఏమీ చేయలేని పరిస్థితులు ఉండేవన్నారు. నేడు 24గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, పంట రుణమాఫీని పకడ్బందీగా అమలు చేస్తున్నామని చెప్పారు. కరోనా, నోట్ల రద్దుతో చాలా దెబ్బతిన్నామని, రాష్ట్ర ఆదాయం పడిపోయిందని గుర్తుచేశారు. పదవులు వస్తాయి పోతాయి కానీ..కరోనా టైంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకున్నదన్నారు. *– సిద్దిపేట(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/గజ్వేల్, అక్టోబర్ 20*



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అంతాయిపల్లిలో గజ్వేల్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

## తొమ్మిదేండ్లలో తొమ్మిదివేల కోట్ల నిధులు తీసుకొచ్చా

- మళ్లీ ఆశీర్వదించండి... మరింత అభివృద్ధి చేస్తా
- హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

అక్కన్నపేట మండలంలో ఉప్పెనలా సాగిన ప్రచారం



8

అక్కన్నపేట: కన్నారంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు, గ్రామస్తులు



జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న సీపీఎం నాయకులు

8

# బీఆర్ఎస్‌లో చేరికలు

ప్రజలకు మేలుచేస్తున్న బీఆర్ఎస్‌లోకి కదలిరావాలి

- సంపద పెంచి ప్రజలకు పంచుతున్న ఏకైక సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- చేర్యాల మండలం శభాష్‌గూడెంలో సీపీఎం పార్టీకి షాక్
- బీఆర్ఎస్‌లో చేరిన సీపీఎం నాయకులు